ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 20.08.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు ఉత్తరాఖండ్, ముస్సోరీలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ లో జరిగే 2024 బ్యాచ్ ఐఏఎస్ ప్రొఫెషనల్ కోర్స్ ఫేజ్- 2 ముగింపు వేడుకలకు హాజరవుతారు.

2. కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ 31వ సమావేశం తమిళనాడులో ప్రారంభమైంది.

3. భారత్-జపాన్ రక్షణ మంత్రుల సమావేశం న్యూఢిల్లీలో ప్రారంభమైంది. ఈ సమావేశానికి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జపాన్ రక్షణ మంత్రి షింజిరో కొయిజుమి సంయుక్తంగా అధ్యక్షత వహిస్తున్నారు.

4. FIH హాకీ ప్రపంచ కప్‌లో భాగంగా ఆమ్‌స్ టెల్వీన్‌లోని వాజెనర్ స్టేడియంలో ఈ సాయంత్రం జరిగే చివరి పూల్ డి మ్యాచ్‌లో భారత మహిళల జట్టు , ఇంగ్లాండ్‌తో తలపడుతుంది.

## VP - UTTARAKHAND VISIT

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఉత్తరాఖండ్‌లో పర్యటిస్తున్నారు. ముస్సోరీలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌లో 2024 బ్యాచ్ ఐఏఎస్ ప్రొఫెషనల్ కోర్స్ ఫేజ్-2 ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజర వుతారు. పర్యటనలో భాగంగా నిన్న ,

డెహ్రాడూన్‌లోని ఇందిరా గాంధీ నేషనల్ ఫారెస్ట్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 2025-27 బ్యాచ్ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ ట్రైనీ అధికారులు , రాయల్ భూటాన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఉప రాష్ట్రపతి మాట్లాడుతూ... అభివృద్ధికి, పర్యావరణ పరిరక్షణకు మధ్య సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉందని చెప్పారు. అభివృద్ధి , పర్యావరణ పరిరక్షణ , ప్రజల జీవనోపాధి భావి తరాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అటవీ అధికారులు నిర్ణయాలు తీసుకోవాలని రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు.

NSD

**PM-RAJIV HOMAGE**

మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ , ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ఆయనకు నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను, ప్రజా జీవితంలో అందించిన సహకారాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ నివాళులు అర్పిస్తున్నట్లు ఉప రాష్ట్రపతి సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ 1984 నుండి 1989 వరకు భారత ప్రధానమంత్రిగా సేవలందించారు.

NSD

**FUR. DAY TN-AMIT SHAH**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ 31వ సమావేశం తమిళనాడులో ప్రారంభమైంది. ఈ సమావేశంలో తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ , కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ , కేరళ ముఖ్యమంత్రి సతీసన్ , ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పాల్గొంటున్నారు. రాష్ట్రాల మధ్య సహకారం , ఆర్థిక వృద్ధి , పారిశ్రామిక పెట్టుబడులు , భాగస్వామ్యాల బలోపేతం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, జలవనరుల పంపిణీ, విద్య, వైద్యం, సమాచార సాంకేతికత, విపత్తు నిర్వహణ, నేరాల నివారణ, సరిహద్దు వివాదాలతో సహా అనేక కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చిస్తున్నారు.

NSD

## AMIT SHAH - WB VISIT

కేంద్ర హోం మంత్రి అమిత్ షా మూడు రోజుల పాటు పశ్చిమ బెంగాల్ లో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా ఉత్తర బెంగాల్‌లో పరిపాలనాపరమైన సమీక్షా సమావేశాలతో సహా పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. సరిహద్దు భద్రతకు సంబంధించిన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభిస్తారు. రేపు, సిలిగురిలో నూతన క్రిమినల్ చట్టాలపై ఏర్పాటు చేయనున్న ఐదు రోజుల ప్రత్యేక న్యాయ సంహిత ప్రదర్శనను అమిత్ షా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సువేందు అధికారి పాల్గొంటారు.

NSD

## INDIA JAPAN DEFENCE

భారత్-జపాన్ రక్షణ మంత్రుల సమావేశం న్యూఢిల్లీలో జరుగుతోంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జపాన్ రక్షణ మంత్రి షింజిరో కొయిజుమి ఈ సమావేశానికి సంయుక్తంగా అధ్యక్షత వహిస్తున్నారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక రక్షణ సంబంధాలను మరింత బలోపేతం చేయడం, సహకారాన్ని పెంచడం , ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్థిరత్వం , భద్రతలను పెంపొందించడం అలాగే నూతన సహకార రంగాలను గుర్తించడం లక్ష్యంగా ఈ భేటీ కొనసాగుతోంది. రక్షణ పరికరాలు , సాంకేతిక పరిజ్ఞాన బదిలీకి సంబంధించిన మూడు సూత్రాలను జపాన్ సవరించిన నేపథ్యంలో.. మేక్ ఇన్ ఇండియా ప్రాజెక్ట్ కింద రక్షణ పరికరాలు, సాంకేతిక సహకారాన్ని పెంచుకోవడం , సముద్ర భద్రతలో భాగస్వామ్యంపై మంత్రులు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.

NSD

## CHOUHAN - BIHAR VISIT

కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఈరోజు బీహార్ రాజధాని పాట్నాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా జ్ఞాన్ భవన్‌లో జరిగిన మఖానా మహోత్సవంలో

పాల్గొని, మఖానా బోర్డు ఏర్పాటుతో పాటు ఆధునిక యంత్రాలు , విత్తనాలు, ఎగుమతుల ప్రోత్సాహానికి 475 కోట్ల ఆర్థిక సాయం ప్రకటించారు. అనంతరం బాపూ సభాగర్‌లో రబీ వర్క్ షాప్ నిర్వహించి రైతులతో , FPO సభ్యులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పంటల దిగుబడి పెంపు, KCC సదుపాయాలు, కందిపప్పుకు 100 శాతం కనీస మద్దతు ధర కల్పించడంపై చర్చించారు. అలాగే రైతులతో కలిసి మొక్కలు నాటా రు. PMAY-G కింద రాష్ట్రానికి 11 లక్షలకు పైగా పక్కా ఇళ్లను మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు.

బైట్ ... శివరాజ్ సింగ్ చౌహాన్, మంత్రి

NSD

## SITHARAMAN - SINGAPORE PM MEETING

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ఈరోజు సింగపూర్ ప్రధాన మంత్రి లారెన్స్ వాంగ్‌తో సమావేశమయ్యారు. ఈ సమావేసంలో కేంద్ర మంత్రులు డాక్టర్ ఎస్. జైశంకర్ , పీయూష్ గోయల్, జితిన్ ప్రసాదలు పాల్గొన్నారు. సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య కార్యాచరణ అమలు పురోగతిని సమీక్షించారు. ఆర్థిక సహకారం, డిజిటలైజేషన్, కనెక్టివిటీ, నైపుణ్యాభివృద్ధి, సుస్థిరత వంటి రంగాలలో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై చర్చించారు. ఈరోజు జరిగే 4వ రౌండ్ భారత్-సింగపూర్ మంత్రివర్గ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొనేందుకు మంత్రుల బృందం సింగపూర్ పర్యటనకు వెళ్లింది.

NSD

## BHUPENDER-BRICS ARTICLE

ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో భారత్ తన బ్రిక్స్ అధ్యక్షతను మానవత్వమే ప్రథమ కర్తవ్యం అనే భావనతో , ప్రజలకు ప్రాధాన్యమిచ్చేలా ముందుకు తీసుకెళ్తోందని కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ పేర్కొన్నారు. మిషన్ లైఫ్ సూత్రాల ఆధారంగా సుస్థిర జీవనశైలి, అటవీ పెంపకం, కార్చిచ్చుల నిర్వహణ, విపత్తు స్థితిస్థాపకత, సాంప్రదాయ పరిజ్ఞానంతో కూడిన వాతావరణ అనుకూలతపై భారత్ దృష్టి సారించిందని, భూగ్రహ పరిరక్షణ,

సామూహిక అభివృద్ధి, వినూత్న ఆవిష్కరణలు, నాలెడ్జ్ బదలాయింపును కేంద్రంగా చేసుకునే భవిష్యత్తు కోసం భారత బ్రిక్స్ అధ్యక్షత కృషి చేస్తోందని ఒక దినపత్రిక లోని వ్యాసాన్ని సామాజిక మాధ్యమంలో పంచుకుంటూ మంత్రి వివరించారు.

NSD

**YUVA SANGAM - DATE EXTENSION**

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ యువ సంగమం ఏడవ విడత ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ గడువును ఈనెల 31వ తేదీ వరకు పొడిగించినట్లు ప్రకటించింది. దేశవ్యాప్తంగా ఉన్న అర్హులైన యువత ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు పొడిగించిన సమయం మరో మంచి అవకాశాన్ని కల్పిస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఉన్నత విద్యా సంస్థల విద్యార్థులు , NSS వాలంటీర్లు, యువ నిపుణులతో సహా 18 నుంచి 30 సంవత్సరాల వయస్సు గల ఆసక్తిగల యువత అధికారిక యువ సంగమం పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

NSD

**INDIA DAY FESTIVAL – MOSCOW**

మాస్కోలో నాలుగు రోజుల పాటు జరిగే ఇండియా డే ఉత్సవాలు ఈరోజు ప్రారంభమవుతాయి. ఈ వేడకలు మాస్కోలోని గోస్టినీ డ్వోర్ వేదికగా జరుగుతాయి. సంస్కృతుల ఐక్యత - ప్రజల మైత్రి అనే ఇతివృత్తంతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ వేడుకలో భాగంగా దాదాపు 20 ప్రత్యేక జోన్‌లను ఏర్పాటు చేశారు. వీటి ద్వారా సందర్శకులు యోగా , చెస్, భారతీయ వివాహ సంప్రదాయాలు, నృత్యాలు, ఆయుర్వేదం వంటి వివిధ అంశాలను తెలుసుకోవచ్చు.

NSD

**DELHI SIR – EXTEND**

ఢిల్లీలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో దరఖాస్తులు సమర్పించేం దుకు గడువును ఈనెల 24వ తేదీ వరకు పొడిగించారు. సవరించిన షెడ్యూల్ ప్రకారం ముసాయిదా ఓటర్ల జాబితా ఈ నెల 31న విడుదల కానుంది. క్లెయిమ్‌లు , అభ్యంతరాలను దాఖలు

చేయడానికి వచ్చే నెల 30వ తేదీని తుది గడువుగా నిర్ణయించారు. ఈ అభ్యంతరాల పరిష్కార ప్రక్రియ అక్టోబర్ 31 నాటికి పూర్తవుతుంది , నవంబర్ 4న తుది ఓటర్ల జాబితా విడుదల చేయబడుతుందని ఢిల్లీ ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు.

NSD

**ODISHA FLOOD**

ఉత్తర ఒడిశాలోని భద్రక్, కేంద్రపారా, బాలాసోర్, మయూర్భంజ్, కేంఝర్ జిల్లాల్లో వరద పరిస్థితి ఇంకా తీవ్రంగానే ఉంది. రాజ్‌ఘాట్ వద్ద సుబర్ణరేఖా నది ప్రమాదకర మట్టమైన 10.36 మీటర్లు దాటి 11.80 మీటర్ల వద్ద ప్రవహిస్తుండటంతో సుమారు 2,80,000 మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్ష సూచనల నేపథ్యంలో భారత వాతావరణ శాఖ మయూర్భంజ్, కేంఝర్, సుందర్‌గఢ్ జిల్లాలకు యెల్లో అలర్ట్ జారీ చేసింది.

NSD

**EVE IMD WEATHER**

ఈరోజు ఛత్తీస్‌గఢ్, తూర్పు మధ్యప్రదేశ్, పశ్చిమ ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలలో అత్యంత భారీ వర్షాల కురిసే అవకాశం వున్నందున భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. అలాగే రాబోయే రెండు రోజులలో హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, బీహార్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఈశాన్య భారతదేశంలోని కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంద ని IMD పేర్కొంది. కర్ణాటక, రాజస్థాన్, జార్ఖండ్, కేరళ, మాహె, తమిళనాడు రాష్ట్రాలలో ఉరుములు , మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురవచ్చని, జమ్ము-కశ్మీర్ , ఛత్తీస్‌గఢ్, పుదుచ్చేరి, కరైకల్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులలో రాబోయే రెండు రోజులు ఇదే పరిస్థితి ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

**BWF BADMINTON**

న్యూఢిల్లీలోని ఇందిరాగాంధీ ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న బ్యాడ్మింటన్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ ప్రి-క్వార్టర్ ఫైనల్స్ లో భారత షట్లర్లు పోటీ పడనున్నారు. మహిళల సింగిల్స్

లో భారత స్టార్, మాజీ ప్రపంచ ఛాంపియన్ పీవీ సింధు.. చైనాకు చెందిన మూడో సీడ్ వాంగ్ జి యీతో తలపడనుంది. పురుషుల సింగిల్స్‌లో ఆయుష్ శెట్టి , ఇండోనేషియాకు చెందిన పదకొండో సీడ్ అల్వి ఫర్హాన్‌తో తలపడతాడు.

NSD

**HOCKEY - WORLD CUP**

FIH హాకీ ప్రపంచ కప్‌లో భాగంగా ఆమ్స్ టెల్వీన్‌లోని వాజెనర్ స్టేడియంలో ఇంగ్లాండ్‌తో జరిగే చివరి పూల్ డి మ్యాచ్‌లో భారత మహిళల జట్టు తలపడు తుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం ఈరోజు సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభ మవుతుంది. ఈ మ్యాచ్‌లో గెలిచినా, డ్రా చేసుకున్నా భారత్ పూల్‌లో అగ్రస్థానంలో నిలిచి తదుపరి రౌండ్‌కు అర్హత సాధిస్తుంది.

NSD

**SHUKLA::ANJALI MP-I 20.08.2026**

**VP - UTTARAKHAND VISIT**

Vice President CP Radhakrishnan is scheduled to attend the valedictory ceremony of Phase-II of the IAS Professional Course for the 2024 batch at the Lal Bahadur Shastri National Academy of Administration in Mussoorie, Uttarakhand, as the chief guest today. On the first day of his Uttarakhand visit yesterday, the Vice President addressed trainee officers of the 2025-27 batch of the Indian Forest Service and officers of the Royal Bhutan Forest Service undergoing training at the Indira Gandhi National Forest Academy in Dehradun. During the interaction, he stressed the need to maintain a proper balance between development and environmental protection. He called upon forest officers to take decisions by balancing development, environmental protection, livelihoods and the interests of future generations.

**SAKSHI SINGH, DEHRADUN, MAIL, 0743**

**SHUKLA::ANJALI MP-I 20.08.2026**

**CHOUHAN - BIHAR VISIT**

In Bihar, Union Minister Shivraj Singh Chouhan will facilitate the housewarming of beneficiaries of two lakh thirty-five thousand houses constructed during the current financial year under the Pradhan Mantri Awas Yojana-Gramin at Patna today. At a programme to be held at Bapu

Sabhagar, the Union Minister will also distribute sanction letters among newly selected beneficiaries. Chief Minister Samrat Choudhary, Deputy Chief Ministers Vijay Kumar Choudhary and Bijendra Prasad Yadav, and Rural Development Minister Shravan Kumar will also attend the programme. In another programme, Mr Chouhan will participate in the 'Krishi Jan Kalyan Samvad' at BAMETI in Patna. State Agriculture Minister Vijay Kumar Sinha said the dialogue will focus on increasing farmers' income and prosperity, promoting women's entrepreneurship, employment and self-employment opportunities for youth, and the welfare of agricultural workers. Discussions will also be held on natural and sustainable farming using modern technology, agriculture-based entrepreneurship, food processing, value addition, and better integration of farmers with markets.

**SAVITA PAREEK, PATNA, MAIL/0808**

**NEELAM DP-I 20.08.2026**

**BHUPENDER-BRICS ARTICLE**

Union Minister for Environment, Forest and Climate Change Bhupender Yadav today said that under the leadership of Prime Minister Narendra Modi, India is committed to making its BRICS Presidency people-centric and guided by the spirit of 'Humanity First'. In a social media post, sharing his article written in an English daily, Mr Yadav said India has focused on promoting sustainable lifestyles based on the principles of Mission LiFE, along with afforestation, forest fire management, disaster resilience and people-centric climate adaptation rooted in traditional knowledge. He said India's BRICS chairship is working towards a future that places the planet at the centre of collective growth, resilient development, innovation and sharing of knowledge.

**SAKLEN/1124 HRS**

**SHUKLA::ANJALI MP-I 20.08.2026**

**AMIT SHAH - WB VISIT**

Union Home Minister Amit Shah will arrive in West Bengal on a three-day visit. He is scheduled to attend several programmes in North Bengal, including administrative meetings. He will also inaugurate several projects related to border security. Tomorrow, Mr Shah will inaugurate a

five-day special Nyaya Sanhita exhibition on the new criminal laws at Kawakhali in Siliguri. Chief Minister Suvendu Adhikari may also be present at the programme. During his visit, the Home Minister will review security arrangements in the border areas and also hold an important meeting with district magistrates to prevent illegal cash transactions in the districts adjoining the border. He is also scheduled to attend a special review meeting on the implementation of the Bharatiya Nyaya Sanhita.

**SANDIPON DASGUPTA/KOLKATA/MAIL/0821**

**SHUKLA DP-I 20.08.2026**

**SITHARAMAN - SINGAPORE PM MEETING**

Union Finance Minister Nirmala Sitharaman today met Singapore Prime Minister Lawrence Wong in Singapore. External Affairs Minister Dr S Jaishankar, Union Commerce and Industry Minister Piyush Goyal and Minister of State for Electronics and Information Technology Jitin Prasada were also present during the meeting. In a social media post, the Finance Ministry said the leaders reviewed the progress in implementing the Roadmap for the Comprehensive Strategic Partnership and discussed ways to further strengthen bilateral cooperation in areas including economic cooperation, digitalisation, connectivity, skills development and sustainability. The Ministers are on a visit to Singapore to participate in the 4th round of India-Singapore Ministerial Roundtable, which is going to be held today.

**SAKLEN/0940 HRS**

**NEELAM DP-I 20.08.2026**

**FUR. DAY TN-AMIT SHAH**

**The 31st meeting of Southern Zonal Council, chaired by the Union Home Minister Amit Shah is underway in Kovalam, near Chennai.**

Tamil Nadu Chief Minister Joseph Vijay, Karnataka Chief Minister D.K. Shivakumar, Kerala Chief Minister Satheesan, Andhra Pradesh Chief Minister Chandrababu Naidu, and Telangana's Deputy Chief Minister and Lieutenant Governor of Puducherry are participating in the conference. Discussions will be held on various key issues, including inter-state cooperation, economic growth, industrial investments, strengthening partnerships, infrastructure development, water resource sharing, education, healthcare, information

technology, disaster management, crime prevention, and border disputes.

**CB/R. CHIDAMBARANATHAN/CHENNAI/1056**

**SHUKLA MP-I 20.08.2026**
**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has issued an orange colour warning for very heavy rainfall over Chhattisgarh, Eastern Madhya Pradesh and Western Uttar Pradesh today. The IMD forecast heavy rainfall over Himachal Pradesh, Uttar Pradesh, Uttarkhand, Bihar, Odisha, Sub Himalayan West Bengal and parts of North East India till tomorrow.

The Met Department also predicted thunderstorm accompanied by lightning and gusty winds over Karnataka, Rajasthan, Jharkhand, Kerala, Mahe, and Tamil Nadu during the day. Similar weather conditions are expected over Jammu-Kashmir, Chhattisgarh, Puducherry, Karaikal, Telangana, Andhra Pradesh and Andaman and Nicobar Islands till tomorrow.

Meanwhile, rain continues to bring relief from the heat in several parts of the national capital, with many areas witnessing rainfall since last night. The weather has turned pleasant, with cloudy conditions prevailing across Delhi. According to the Weather Agency, the maximum temperature in the national capital is likely to remain between 32 and 34 degrees Celsius today, while the minimum temperature is expected to hover around 26 to 28 degrees Celsius.

**SAKLEN/0721**

**SHUKLA MP-I 20.08.2026**
**PM-RAJIV HOMAGE**

Prime Minister Narendra Modi paid homage to former Prime Minister of India Rajiv Gandhi on the occasion of his birth anniversary today. Rajiv Gandhi was the Prime Minister of India from October 1984 to December 1989. Vice President C P Radhakrishnan today paid tribute to former Prime Minister Rajiv Gandhi on his birth anniversary. In a social media post, Mr Radhakrishnan said that he pays his tributes to the memory of the former Prime Minister and remembers his service to the nation and contribution to public life.

**SAKLEN/0914 HRS**

**NEELAM::JATIN DP-I 20.08.2026**
**INDIA JAPAN DEFENCE**

The India-Japan Defence Ministers Meeting is currently underway in New Delhi. Defence Minister Rajnath Singh and his Japanese counterpart Shinjiro Koizumi are co-chairing the meeting. The meeting is expected to further strengthen bilateral defence relations, enhance strategic trust and cooperation, promote stability and security in the Indo-Pacific region and identify new areas of collaboration. The two Ministers will exchange views on deeper maritime security cooperation and closer defence equipment and technology collaboration under the 'Make-in-India' framework, following Japan's revision of the Three Principles on Transfer of Defence Equipment and Technology. The meeting provides an opportunity to build a roadmap for further advancing bilateral defence and security cooperation.

**<><><>ANUPAM MISHRA/1143 HRS**

**SHUKLA::ANJALI MP-I 20.08.2026**
**ODISHA FLOOD**

Flood situation remains grim in several districts of north Odisha, with Bhadrak, Kendrapara, Balasore, Mayurbhanj and Keonjhar districts continuing to face inundation despite a reduction in rainfall. The Subarnarekha is adding to the concern, flowing at 11.80 metres at Rajghat against the danger level of 10.36 metres this morning, affecting around two lakh eighty thousand people. With another spell of rain expected, the India Meteorological Department has issued a Yellow Warning for Mayurbhanj, Keonjhar and Sundargarh districts, keeping the flood-hit areas on alert. More from our Correspondent:

**[V/C - PRAKASH]**

***Floodwaters continue to pose serious problems in several parts of north Odisha, with many people still marooned as water levels remain high and recede slowly. In Balasore district, Baliapal is among the worst affected, with more than forty-five thousand people reportedly still marooned. Schools and Anganwadi centres remain closed in Bhadrak district. The Subarnarekha is also rising. At Rajghat, the river was flowing at 11.80 metres at six this morning, against the danger level of 10.36 metres. Around two lakh eighty thousand people have been affected by the***

***Subarnarekha flood. The IMD has forecast another spell of rain from the 22nd, with Yellow Warning for Mayurbhanj, Keonjhar and Sundargarh districts, raising concern over further inundation. Prakash Dash for Akashvani News, Bhubaneswar***

**PRAKASH DASH, BHUBANESWAR, MAIL, 0724**